ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 23.03.2026 సమయం : 06.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూసీ నిర్వాసితులకు ఎట్టి పరిస్థితిలోనూ అన్యాయం చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు.

2. ఉద్యోగుల బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

3. వాహన్ పోర్టల్ ద్వారా రవాణా సేవలను మరింత పారదర్శకంగా అందించబోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

4. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ శాసనసభలో ప్రైవేటు బిల్లు ప్రతిపాదించింది.

------------------------

**Cm - moosi**

మూసీ నిర్వాసితులకు ఎట్టి పరిస్థితిలోనూ అన్యాయం చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పరిధిలో ఉన్న బాధితులందరికీ పునరావాసం కల్పిస్తామన్నారు. మెరుగైన జీవన విధానానికి కావాల్సిన ప్రమాణాలు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని శాసనమండలిలో ప్రకటించారు. రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడవద్దని మూసీ ప్రాంత ప్రజలను కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు పెంపొందించడంతో పాటుగా పర్యావరణాన్ని

పరిరక్షించుకొనవలసి ఉందన్నారు. హైదరాబాద్ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**బైట్ - ముఖ్యమంత్రి - మూసీ**

**(DESK)**

---------------------------

**Dy cm - employees**

ప్రభుత్వ ఉద్యోగుల బకాయిల చెల్లింపుల్లో భాగంగా ప్రతి నెలా ఇస్తున్న 700 ల కోట్లను 1000 కోట్ల రూపాయలకు పెంచే యోచనలో ఉన్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో తెలిపారు. క్యాష్ లెస్ హెల్త్ కార్డుల జారీ, పెండింగ్ కరవు భత్యం చెల్లింపు, కోటీ 25 లక్షల ప్రమాద బీమా వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. త్వరలోనే పి ఆర్ సీ పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ విరమణ చేసిన వారికి చెల్లించాల్సిన 40 వేల 154 కోట్లతో పాటుగా, ఉద్యోగులకు చెల్లించాల్సిన 4,571 కోట్లు బకాయిపడిందన్నారు. సాధ్యమైనంత త్వరగా వాటన్నింటిని చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**(DESK)**

-----------------------------

**Jupally – excise**

రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై రాబడి తగ్గిందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనసభలో తెలిపారు. బీఆర్ ఎస్ అధికారం కోల్పోయే నాటికి తెలంగాణ ఎక్సైజ్ రాబడి 36 వేల కోట్లు కాగా, తాము అధికారంలోకి వచ్చిన గత రెండేళ్ల కాలంలో 2 వేల కోట్ల మేరకు రాబడి తగ్గిందన్నారు.

**( desk)**

---------------------------------

**CM – INSURANCE**

విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ప్రమాద బీమా చెక్కులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి పది లక్షల రూపాయలకు పెంచామన్నారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దని భావనతో కుటుంబ బీమా పథకాన్ని తీసుకొచ్చామన్నారు.

డెస్క్

-------------------------------

**Konda surekha -**

అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దూలపల్లి తెలంగాణ అటవీ అకాడమీలో నిర్వహించిన ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గాలి, నీరు, ఆహారం, జీవరాశులన్నీ ప్రకృతిపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే సూక్తిని ఉటంకిస్తూ చెట్లను కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని తెలిపారు.

**( desk)**

------------------------------

**Ponnam – vahan portal**

వాహన్ పోర్టల్ ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఈ పోర్టల్ ద్వారా వాహనాలకు సంబంధించిన అన్ని వివరాలు ఒకే జాతీయ డేటాబేస్‌లో సమీకరించబడతాయన్నారు. దీని వల్ల సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయన్నారు. షో రూమ్ లలో పారదర్శకంగా వాహనాల రిజిస్ట్రేషన్ అయ్యేలా చేశామన్నారు. ఈరోజు నుండి రెండవ వాహన కొనుగోలు చేసే వారికి 2 శాతం అదనపు టాక్స్

రద్దు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 చెక్ పోస్టులు ఎత్తివేశామని, ఈవి పాలసీ, స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు.

**(desk)**

-----------------------------

**DR. H.S. JAT-- ICAR**

దేశంలో మక్కజొన్న ఉత్పత్తి ,దిగుబడిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని లూధియానాలోని ICMR - IIMR సంచాలకులు డాక్టర్ హెచ్. ఎస్ జాట్ అన్నారు. నగరంలో జరిగిన సదస్సులో ఆయన ప్రధానోపన్యాసం చేశారు. మక్కజొన్న ఉత్పత్తి, దిగుబడి పెంచడంలో వైవిధ్యమైన జన్యు వనరుల ఆధారంగా స్థిరమైన జన్యు అభివృద్ధి అత్యంత కీలకమన్నారు. వివిధ పారిశ్రామిక అవసరాల కోసం 2030 నాటికి సుమారు 70 మిలియన్ టన్నుల మక్కజొన్న అవసరం ఉంటుందన్న అంచనాల మేరకు ఉత్పత్తిని పెంచవలసి ఉందన్నారు.

**(GS)**

-----------------------------

**M nagar – saras mela**

చేతివృత్తులను ప్రోత్సహించి వారికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ NABARD సహకారంతో ఏర్పాటు చేసిన మిని సరస్ మేళా ను మహబూబ్ నగర్ డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను ఈ మేళాలో విక్రయిస్తున్నారని తెలిపారు.

**బైట్ : జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**

**మహబూబ్ నగర్ – పీటీసీ**

--------------------------------

**BRS - PRIVATE BILL**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ శాసనసభలో ప్రైవేటు బిల్లు ప్రతిపాదించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా బిల్లు ప్రతిని సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందజేశారు. బిల్లును ఈ సమావేశాల్లోనే అనుమతించాలని కోరారు.

**(DESK)**

----------------------------

**Bjp – ramachandra rao**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు. ఆయన ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ...కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రజలకు చేరడం లేదన్నారు. మహిళలకు ఉచి బస్సు ప్రయాణం తప్ప ఇతర హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం అవాస్తవాలు ప్రచారం చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతు, యువత, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రత్యేక డిక్లరేషన్లు విడుదల చేసి, లక్షలాది కుటుంబాలను నమ్మించిందన్నారు.

**(desk)**

---------------------------

**BRS – HARISH RAO**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో 4 లక్షల 17 వేల కోట్ల అప్పులు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలోనే లక్షా 77 వేల కోట్ల అప్పులు చేసిందని బీఆర్ఎస్ శాసనసభ్యులు హరీశ్‌రావు తెలిపారు. అప్పుల విషయంలో కాంగ్రెస్ నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రైతులకు ఈ ప్రభుత్వం 40 వేల కోట్లు బకాయి పడిందని, యంగ్ ఇండియా స్కూళ్ల ను ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ సంక్షేమ నిధులు తగ్గించారని తెలిపారు. ఎన్నికల వాగ్దానాలను అమలు జరపడం లేదని తెలిపారు.

**( DESK)**

---------------------------

**Kamareddy – water**

భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడిని ఎదుర్కోవాలంటే జల సంరక్షణ ఒక్కటే మార్గమని, ఆ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భూగర్భ జల శాఖ నిజామాబాద్ జిల్లా ఉప సంచాలకులు పి. శ్రీనివాస్ బాబు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని డిచ్‌పల్లి మండలం నడిపల్లిలోని రైతు వేదికలో 'వాటర్ అండ్  జెండర్' అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, నీటిని పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో నీటి కొరతను నివారించేందుకు ప్రతి ఒక్కరూ నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**(ptc - కామారెడ్డి)**

--------------------------------

**K GUDEM – RYTHU MELA**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా,  వ్యవసాయ ప్రదర్శనను  కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంట మార్పిడి విధానాలను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు.  సంప్రదాయ వ్యవసాయంతో పాటు వాణిజ్య పంటల సాగు, మిశ్రమ పంటల విధానం, పశుసంవర్ధక రంగాన్ని అనుసంధానం చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం పెంపొందించుకోవచ్చని రైతులకు వివరించారు.

**(పీటీసీ - భద్రాద్రి కొత్తగూడెం)**

-----------------------------